ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఈ నెల 17వ తేదీ లోపు పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి ఆయన బండ్లగూడ కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీని పరిశీలించారు. కాగా, రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సర్వర్లు మోరాయించడంతో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఇబ్బందులకు గురయ్యారు.

-బండ్లగూడ, జనవరి 8

ప్రతి రోజు 40,000 దరఖాస్తులు..

మేడ్చల్, జనవరి 8(నమస్తే తెలంగాణ): ప్రతిరోజు 40, 000 ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం సచివాలయం నుంచి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. వార్డుల వారీగా దరఖాస్తుల్లో ఉన్న వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

డేటా ఎంట్రీ నమోదులో తప్పులు చేయవద్దు

మేడ్చల్, జనవరి9 (నమస్తే తెలంగాణ): ఎలాంటి తప్పులు లేకుండా ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిషేక్ అగ్యస్త అధికారులను ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలనలో 7,24,271 దరఖాస్తులు రాగా, ఇప్పటికే 25 శాతం ఆన్‌లైన్ నమోదును 25 శాతం పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. రోజుకు రెండు షిఫ్టుల్లో పనిచేసి ఈ నెల 17 వరకు అర్జీల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

అప్పుడు యాసిడ్ తాగింది ఇప్పుడు నిప్పంటించుకున్నది

మాదాపూర్: మానసిక రుగ్మతతో ఓ మహిళ పెట్రోల్‌తో నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నది. చందానగర్ ఎస్సై రఘు కథనం ప్రకారం.. షమీమ్ బేగం (58) ఆమె తల్లిదండ్రులతో కలిసి గోపీనగర్‌లో నివాసముంటున్నది. ఐదేండ్ల కిందట మానసిక ఆరోగ్యం బాగులేకపోవడంతో మద్యానికి అలవాటు పడింది. ఇదే క్రమంలో యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. వైద్యులు ఆమెకు చికిత్స చేసిన అనంతరం మద్యం మానేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఇంట్లో అందరూ నిద్ర పోయిన సమయంలో మద్యం తాగిన షమీమ్ బేగం నిప్పంటించుకొని అరుస్తూ బయటకు వచ్చింది. కుటుంబసభ్యులు గుర్తించేలోపే ఆమె పూర్తిగా కాలి కింద పడిపోయింది. ఉస్మానియా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది.

పేపర్ లీకేజీ కేసు .. సిట్ సమీక్ష

సిటీబ్యూరో: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు దర్యాప్తుపై సిట్ మరోసారి దృష్టి పెట్టింది. నగర జాయింట్ సీపీ(క్రైమ్స్)గా రంగనాథ్ బాధ్యతలు స్వీకరించిన తరువాత సంచలనాత్మక కేసుల దర్యాప్తులను సమీక్షిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల సాహితీ ఇన్‌ఫ్రా దర్యాప్తును ఆరా తీసి, ఆ వివరాలను సేకరించారు. అదే క్రమంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును కూడా ఆరా తీస్తున్నారు.

పెట్రోలు పోసి..తగలబెట్టి..

యువతి మృతదేహాన్ని తగలబెట్టిన దుండగులు

మొయినాబాద్ డ్రీమ్ వ్యాలీ సమీపంలో దారుణ ఘటన

మొయినాబాద్, జనవరి 8 : మిట్ట మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో.. ఓ యువతి మృతదేహాన్ని దుండగులు పెట్రోలు పోసి తగలబెట్టారు. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడుతుండటంతో అనుమానం వచ్చిన చుట్టు పక్కల పొలాల్లోని రైతులు.. అక్కడికెళ్లి చూడగా.. మంటల్లో శరీరం కాలుతున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలికి వచ్చే సరికి 90 శాతానికి పైగా గుర్తించలేని స్థితిలో ఉన్నది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఆ యువతి బ్లూ కలర్ జీన్స్ పాయింట్ వేసుకున్నట్లుగా తేలడంతో కాలేజీ విద్యార్థిని అయి ఉండొచ్చా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మొయినాబాద్ సమీపంలోని డ్రీమ్ వ్యాలీ సమీపంలో సోమవారం పట్టపగలు జరిగిన ఈ దారుణ ఘటన సంచలనం రేకెత్తిస్తున్నది. పోలీసుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని ఓ యువతి(25)ని దుండగులు ఎక్కడో దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని బాకారం రెవెన్యూలోని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ సమీపంలోని రోడ్డు పక్కన పడేశారు. ఆమె ఆనవాళ్లు తెలియకుండా ఉండేందుకు పెట్రోల్ పోసి తగలబెట్టారు. బాకారం గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ అదనపు డీసీపీ రష్మీ పరిమల్, చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి సందర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. దుండగులను గుర్తించేందుకు పోలీసులు క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్, ఎస్‌బీ బృందాలను రంగంలోకి దించారు. క్లూస్ టీం బృందం మృతదేహం వెంట్రుకలు, సగం కాలిన సెల్‌ఫోన్‌ను సేకరించింది. మృత దేహాన్ని తీసుకొచ్చిన దారిలో పోలీస్ జాగిలాలు కొంత దూరం వెళ్లి తిరిగివచ్చాయి. యువతిని హత్య చేసిన వారిని త్వరలోనే పట్టుకుంటామని.. హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు తెలిపారు.

వైభవంగా ఆరాధనోత్సవాలు

బన్సీలాల్‌పేట్, జనవరి 8 : పవిత్రమైన భారతదేశంలో ధార్మిక ఉన్నతి కలగాలని, అప్పుడే దేశంలో సమగ్ర వికాసం పరిపూర్ణం అవుతుందని కంచి కామకోటి 70వ పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అన్నారు. పద్మారావునగర్‌లోని కౌతా కామకోటి కల్యాణ నిలయంలో సోమవారం కంచి కామకోటి 68వ పీఠాధిపతి, శంకరాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి పరమాచార్య స్వామి వారి 30వ ఆరాధనోత్సవాలను నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం ఢీ కొని..

బాలానగర్, జనవరి 8 : డీసీఎం ఢీ కొట్టిన ఘటనలో మోటార్ సైక్లిస్ట్ దుర్మరణం చెందాడు. బాలానగర్ పోలీసుల కథనం ప్రకారం.. జింకలవాడ నివాసి అఖిల్‌కుమార్ (19) ఆదివారం రాత్రి మోటార్ సైకిల్‌పై చింతల్ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన డీసీఎం ఢీకొట్టడంతో మృతి చెందాడు.

మాదాపూర్ డీసీపీగా వినీత్ బాధ్యతలు

సిటీబ్యూరో: మాదాపూర్ డీసీపీగా వినీత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 2017వ బ్యాచ్‌కు చెందిన వినీత్ మొన్నటి వరకు భద్రాద్రి -కొత్తగూడెం ఎస్పీగా విధులు నిర్వర్తించారు. ఇటీవల జరిగిన ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా ఆయనకు మాదాపూర్ జోన్ డీసీపీగా ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.

తాగుడుకు బానిసై..

ఘట్‌కేసర్ రూరల్: తాగుడుకు బానిసైన ఓ యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి జిల్లాకు చెందిన ఎలిమినేటి సురేశ్‌రెడ్డి వ్యాపారి. భార్య, కుమారుడు సాయినాథ్‌రెడ్డి(28)తో కలిసి నాగారం మున్సిపాలిటీ ఆర్ఎల్‌నగర్‌లో నివాస ముంటున్నారు. సాయినాథ్‌రెడ్డి తాగుడుకు బానిసై అప్పుల పాలయ్యాడు. సోమవారం యంనంపేట సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

భార్యను హత్య చేసినందుకు యావజ్జీవం

రంగారెడ్డి జిల్లా కోర్టులు: భార్యను హత్య చేసిన భర్త జగన్‌కు జీవిత ఖైదు, ఇరవై వేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి హరీష తీర్పునిచ్చారు. అదనపు పీపీ రఘు కథనం ప్రకారం.. చారగొంగ మండలం జూపల్లి గ్రామానికి చెందిన లావణ్య వివాహం సమీప బంధువైన తలకొండపల్లికి చెందిన జానయ్యతో జరిగింది. జానయ్య చెడు అలవాట్లకు బానిసై.. భార్యను వేధించడం మొదలుపెట్టాడు. తన అలవాట్లకు అడ్డుగా ఉన్నదన్న నెపంతో 2021, డిసెంబర్ 17న భార్యను హత్య చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్ తరలించారు. తదుపరి దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం.. నిందితుడైన జగన్‌కు యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

వైద్య విద్యార్థులపై సస్పెన్షన్ ఎత్తివేత

బన్సీలాల్‌పేట, జనవరి 8 : గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడిన వైద్య విద్యార్థులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మేరకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్, కమిటీ చైర్మన్ డాక్టర్ రమేశ్‌రెడ్డి అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించి, కీలక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నది. నాలుగు నెలల కిందట ర్యాగింగ్‌కు పాల్పడిన పదకొండు మంది విద్యార్థులను ఎన్ ఎంసీ నిబంధనల ప్రకారం ఏడాది పాటు సస్పెండ్ చేశారు. దీంతో సస్పెండైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనేకసార్లు విన్నపాలు, మరోసారి ఎలాంటి ర్యాగింగ్‌కు పాల్పడబోమని విద్యార్థులు ఇచ్చిన లిఖితపూర్వక హామీ, మరో నెల రోజుల్లో పరీక్షలు ఉండటంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సస్పెన్షన్ ఎత్తివేయాలని నిర్ణయం తీసుకున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సమావేశంలో గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రాజారావు, గాంధీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్. కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

కుత్బుల్లాపూర్, జవవరి 8: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారు జామున జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుండ్లపోచంపల్లి వైపు వెళ్లే మార్గంలో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ఘటనలో దాదాపు 40 ఏండ్ల వయసున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు డయల్ 100కు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీకి తరలించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియరాలేదని, ఆచూకీ తెలిసిన వారుంటే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

యూనియన్ బ్యాంక్‌కు జరిమానా

నాంపల్లి కోర్టులు, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : అనధికారికంగా ఖాతాదారుడి ఖాతా నుంచి లావాదేవీలు జరిగాయని విశాఖపట్నం జిల్లా వినియోగదారుల కమిషన్-2 యూనియన్ బ్యాంక్‌కు 10వేల జరిమానాతో పాటు రూ.5 వేల కోర్టు ఫీజు, రూ.5,045 అనధికారికంగా ఖాతాలోంచి కట్ అయిన డబ్బును తిరిగి చెల్లించాలని కమిషన్ ఆదేశించింది. పోలమరశెట్టి సత్యరావు ఖాతాలోంచి ఒకసారి రూ.45, రెండోసారి రూ.5వేలు కట్ అయ్యాయని కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తన ఖాతా నుంచి పోయిన డబ్బు గురించి తనకు మెసేజ్ కూడా రాలేదన్నారు. రెండు సార్లు ఖాతా నుంచి డబ్బులు పోయాయంటూ బ్యాంక్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. దీంతో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించానని తెలిపారు. వెంకటేశ్వరీ (అధ్యక్షురాలు), పి.విజయదుర్గ (సభ్యులు), కనక రమణబాబు (సభ్యులు) సమక్షంలో కమిషన్ విచారణ చేపట్టింది. బ్యాంక్ తరపున సరైన ఆధారాలను కమిషన్‌కు సమర్పించలేదు. ఖాతాదారుడి ఆధార్ కార్డు ఆధారంగా బ్యాంక్ కేసు విచారణ చేపట్టారు. ఇరువైపులా వాదనలు విన్న తర్వాత కమిషన్ పై విధంగా తీర్పు ప్రకటించింది.

అద్దె ఇంటి కోసం..ఆన్‌లైన్‌లో వెతికితే..

బంజారాహిల్స్, జనవరి 8: అద్దె ఇంటి కోసం ఆన్‌లైన్‌లో వెతుకున్న యువతిని బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు డబ్బులు కాజేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ నివాసి దయానా మేరీ రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నది. మణికొండ ప్రాంతంలో అద్దె ఇల్లు కోసం ఇటీవల స్క్వేర్ యార్డ్ యాప్‌లో పేరు నమోదు చేసుకోగా.. ప్రియాంక శర్మ అనే యువతి ఆమెకు ఫోన్‌చేసి ఇండ్లు అద్దెకు చూపిస్తామని, ఇందుకు రూ. 2,100 అడ్వాన్స్‌గా డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుందని సూచించింది. ఇల్లు నచ్చకపోతే డిపాజిట్ డబ్బు వెనక్కి ఇస్తామని చెప్పింది. ఈ మేరకు బాధితురాలు డబ్బులు చెల్లించిన తర్వాత.. మరో 9 వేలు పంపించాలని కోరగా.. బాధితురాలు రూ. 9 వేలు కూడా పంపించింది. మొదటి పంపిన డబ్బును వెనక్కి ఇస్తున్నట్లు నమ్మించిన నేరగాళ్లు.. మరో 9 వేలు డయానా ఖాతాలోంచి కాజేశారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు.. బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆస్తి కోసం తండ్రిపైనే దాడి

ఎర్రగడ్డ, జనవరి 8: ఆస్తిలో తన వాటా పంచివ్వాలని తండ్రితో గొడవ పడిన కుమారుడు దాడికి పాల్పడ్డాడు. తండ్రి తలకు గాయాలయ్యాయి. ఈ ఘటన బోరబండ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎస్సీఆర్ హిల్స్ ఇందిరానగర్ ఫేజ్-2 బస్తీకి చెందిన వేములు యాదయ్య, కొడుకు జగన్ మధ్య ఆదివారం అర్ధరాత్రి దాటాక సుమారు 2 గంటల ప్రాంతంలో ఆస్తి విషయమై వాగ్వాదం జరిగింది. జగన్ తన స్నేహితుడితో కలిసి తండ్రి యాదయ్యపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో యాదయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. యాదయ్య కుటుంబసభ్యులు సోమవారం బోర బండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

భర్తకు వీడియో కాల్ చేసి.. బలవన్మరణం

బంజారాహిల్స్, డిసెంబర్ 8: భర్తతో గొడవపడిన ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. కొత్తగూడెంకు చెందిన చందన (26) వివాహం రెండేండ్ల కిందట ఖమ్మంకు చెందిన రమణతో జరిగింది. వారిద్దరూ కలిసి బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని ఇందిరానగర్‌లో ఉంటున్నారు. నిర్మాత బండ్ల గణేశ్ వద్ద రమణ కారు డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. చందన ఇంటి వద్దే ఉంటున్నది. మూడు రోజుల కిందట భార్యాభర్తలిద్దరూ ఖమ్మం వెళ్లి.. ఆదివారం తిరిగి వచ్చారు. ఖమ్మంలో భార్యాభర్తలు గొడవపడ్డారు. హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత కూడా ఆదివారం రాత్రి మరోసారి వీరి మధ్య గొడవ జరిగింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఉదయం 6 గంటలకు రమణ డ్యూటీకి వెళ్లాడు. అతడు వెళ్లిన కొద్ది సేపటి తర్వాత వాట్సాప్‌లో వీడియో కాల్ చేసిన చందన.. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ భర్తతో చెప్పింది. భర్త వారిస్తుండగానే గదిలోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. రమణ వెంటనే పక్కింటి వారికి సమాచారమివ్వడంతో వారి వచ్చి చూసేలోపే ఆమె మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు బంజారాహిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాతే ఘటనపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

పోస్టల్ శాఖలో ఫ్రాంచైజీగా అవకాశం

సిటీబ్యూరో/జూబ్లీహిల్స్: సాధారణ ప్రజలు పోస్టల్ శాఖకు ఫ్రాంచైజీగా పనిచేయడానికి అవకాశం కల్పిస్తున్నట్లు హైదరాబాద్ సిటీ డివిజన్ పోస్టాఫీస్ సీనియర్ సూపరింటెండెంట్ టీవీవీ శర్మ తెలిపారు. ఫ్రాంచైజీ, ఇన్‌ల్యాండ్, స్పీడ్ పోస్ట్, నాన్-కోడ్ (డాక్యుమెంట్ అండ్ పార్సిల్) బుకింగ్, ఇన్‌ల్యాండ్ రిజిస్టర్ లెటర్ల బుకింగ్ , తపాలా, రెవెన్యూ, సెంట్రల్ రిక్రూట్‌మెంట్ ఫీజు స్టాంపుల విక్రయం మొదలైన వాటిలో కార్యకలాపాలను చేపట్టవచ్చని పేర్కొన్నారు. ఫ్రాంచైజీ పీఎల్ఐకి ప్రత్యక్ష ఏజెంట్‌గా కూడా పనిచేయవచ్చన్నారు.

ఢీ కొట్టిన ఘటనలో మోటార్ సైక్లిస్ట్ దుర్మరణం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775.
NT-319218

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, బిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699.
NT-319310

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999.
NT-313861

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-319170

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-313174

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-319651

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899.
NT-314490

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: నర్మదా పుష్కర: 29/04, 05/05; ముక్తినాథ్: 28/03, 25/04; కాశీ యాత్ర: 08/02, 13/03, 22/03; చార్‌ధామ్: 12/05, 23/05. సంప్ర: 9908844377.
NT-313867

★06/01/24 - గాంగుపూర్, ఆకల్ కోట, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ 5 రో||; *21/01/24 - 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు 17 రో||; *29/02/24 - రామేశ్వరం, కన్యాకుమారి 10 రో||, 22 యా||. భాస్కరరావు. Ph: 9848486847.
NT-313095

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం|| వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699.
NT-319227

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60000, 40 Feet Road. Ph: 9347768712, 8008007786.
NT-96011

★యాచారం మూల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ||గ|| కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666.
NT-108

PLOT FOR SALE

★బెంగుళూరు హైవే కొత్తూరు (సందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 7799893899.
NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567.
NT-313196

★నాగోలుకు దగ్గర మల్లిపల్లిలో GHMC పర్మిషన్‌తో G.P. లేఅవుట్‌లో తక్కువ ధరలో గ|| 18,000/-150, 200 గ|| E/F, W/F ప్లాట్లు అమ్మకానికి కలవు. లోన్, స్పాట్ రిజి||, క్లి|| టైటిల్. 9848396898.
NT-319182

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442.
NT-320379

★180 Sqr. yards Veeranna Gudem, Bontapally, Gummadidala, Sangareddy. Ph: 9652449022, 9848934911.
NT-313966

FLAT FOR SALE

★Two Rooms Flat for Sale: 4th Floor, East Facing, 35 Lakhs at Bapu Nagar, SR Nagar, Hyd. Ph: 8096739867.
NT-319214

TO-LET

★అబిడ్స్ చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ పంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000.
NT-319405

WANTED

jobs Apply Now!

★JB Infra Projects Looking for Mktg. Team Leaders (M/F), GM's, AGM's & Lady Telecallers. Pref: Retd., LIC. Salary + Inc. 8522063345.
NT-319013

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948.
NT-313197

LOST

★I, Amtul kareem khatoon represented by GPA holder Mohd shoeb ali has lost the document bearing number 1344/1977, and has obtained fir for the said document vide fir certificate number 1520151223157147924, dated 15-12-2023, from rajendranagar police station, the said document got lost while travelling from akber bagh to rajendranagar on 24-06-2023, I request if found inform on 9900459786
NT-FIVE

★I, SHIVA GOUD ANANTHU S/o. ANANTHU SRINIVASU, R/o. 12-1/1/3/3, Srimannarayana Colony, Behind Vaishnavi concept School, Kodad-Town, Nalgonda-Dist, T.S-508206, Passport bearing No. P6475812 the Original passport which has been lost while travelling from Alwal to Secunderabad anyone found call: 8500353536
NT-319654

CHANGE OF NAME

★I, Jeendru Sowmya D/o. Jeendru Laxma Reddy W/o. Kalyan Kumar Modugu, R/o. Jaikesaram, Choutuppal, Yadadri - 508252 have changed my name to Sowmya Reddy Modugu for all Future Purposes Vide AFD. No. 32AA083189, DT 06.01.24
NT-43923

★I, BANDI SRINIVAS, S/o. BANDI ANJAIAH, R/o. H.No. 1-1-606, in Plot No. 96, CTO Colony, Mohan Nagar, Kothapet, Saroornagar, R .R DIST, TS, my daughter name has changed from BANDI BHAVANI. to BANDI BHAVYA FOR ALL RECORDS
NT-96139

★I, Saireddy gari sumalatha W/o. late Saireddy gari Sathish reddy H.No. 2-18, Bowarampet (v), Gandimaisamma Dundigal (m), Medchal Malkajgiri (d), changed my son name Saireddy gari Mallareddy to new name as Saireddy gari vignesh Reddy all Records purpose
NT-96137

★I, Serla Raju, R/o. H.No. 20-46/11/1, Sri Sai Krishna Nagar, Parvathapur, Peerzadiguda, Medchal Dist-500039, TS. my child name wrongly mentioned in birth certificate wrong name Serla Ameer correct name is Serla Ashwin
NT-319655

★I, Kadiram Navya W/o. Deshagouni Mahesh Goud R/o. 1-24, Parvathapur Village, Ghatkesar Mandal, Ranga Reddy Dist. Has Changed my name as DESHAGOUNI NAVYA SRI
NT-319656

★I, EZRA SYLVESTER, S/o JULIUS BRIAN SYLVESTER, R/o 1-8-505/11/A, Prakash Nagar Ext., Begumpet, Hyderabad-500016, Telangana, do hereby declare that I have embraced ISLAM and renounced CHRISTIANITY with effect from 11th February, 2012
NT-313964

★I, EZRA SYLVESTER, S/o JULIUS BRIAN SYLVESTER, R/o 1-8-505/11/A, Prakash Nagar Ext., Begumpet, Hyderabad-500016, Telangana have changed my name and shall hereinafter be known as MOHAMMED IMRAN GHAZALI
NT-313965

★I, NAKKALA DORA BABU S/o. Nakkala prasada rao, R/o. 8GF AU quarters, AU Engg college, Visakhapatnam, Andhra Pradesh 530003 Changed my name as "NAKKALA DORABABU BOUDDHA"
NT-313967

★I, Totakuri Navin S/o. T. Ramulu, R/o. H.No.2-31, Yadava Nagar, Boduppal, Medchal Dist-92. In my wife Neha Erraboina's Passport my name was mentioned as Naveen Thotakura Both the names are of same person.
NT-319656

★I, DHAMMANAGIRI AKHILA (Old name) H.No. 20-82/A, NS Reddy Apartments, Dilsukh nagar, Hyderabad. Hence Changed my name as PATLOLLA AKHILA REDDY W/o. PATLOLLA BHEEMREDDY (New name)
NTZ-234504

★I, KOMALA.JAIKUMARA (Old Name) R/o. H.No. 10-395/3, Satyanarayana Colony, Nagaram, Hyd, have changed my (new name) as KONNAKERE SHIVANNA KOMALA (W/o. JAIKUMARA Siddalingaiah.
NT-319657

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

ఆఫీస్ నం. 9182777202 | అబిడ్స్, పెద్దాపూల్ : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి,